06ATP27_06ATP27.qxd 10-08-2023 PM 11:06 Page 1



## ఖాతాలాక్ ఓపెన్ చేపిస్తాం ఓటిపి చెప్పండి

### - ఓటిపి చెప్పారు.. 1.33 లక్షలు దోచారు
### - లబోదిబో మంటున్న బాధితురాలు

**అగళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మీ బ్యాంకు ఖాతాను లాక్ చేశారు. ఓటిపి చెబితే ఖాతాను ఓపెన్ చేయిస్తామని ఫోన్‌కాల్స్ రావడంతో ఖంగుతిని ఓటిపి చెప్పడంతో 1.33 లక్షలు నగదును దోచుకున్న వైనం అగళి మండలంలో బయటపడింది. మండల పరిధిలోని వడగుంటనపల్లి గ్రామానికి చెందిన ఓబన్న భార్య రంగమ్మ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉంది. పార్వతి సంఘం తరుపున దసరు ఖాతాకు సభ్యులు జమాకావడంతో ఆ డబ్బులను డ్రా చేసుకోవడానికి బ్యాంకుకు వెళ్తే ముందుగా బ్యాంకర్లు మీ ఖాతా లాక్ అయిందని 100 రూపాయలు చెల్లిస్తే అప్‌డేట్ చేస్తారని బ్యాంకర్లు చెప్పడంతో 100 రూపాయలు చెల్లించి అప్‌డేట్ చేసుకున్నారు. అనంతరం ఆ సంఘానికి సంబంధించిన 1.33 లక్షలు ఖాతాలో జమా అయింది. జులై 24వ తేది 9114357558 నుంచి ఫోన్ రంగమ్మకు వచ్చింది. 8100529154 ఈ రెండు నెంబర్ల ద్వారా రంగమ్మకు ఫోన్ చేసి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో గల ఖాతా నెంబర్ లాక్ అయిందని, దానిని తెరవాలని, కావున మీకు ఓటిపి వస్తుంది చెప్పాలని ఖాతాదారులు అడగడంతో భర్త ఓబన్నకు రంగమ్మకు ఓటిపి చెప్పడం రాకపోవడంతో ఓబన్న అతని మిత్రుడు గౌడన్నకు ఇచ్చి ఓటిపి చెప్పమంటే ఓటిపి చెప్పడంతో ఖాతాలో ఉన్న నగదు మాయమైందని బాధితురాలు తెలిపారు. జులై 28వ తేది గ్రామీణ బ్యాంకుకు వెళ్లి డబ్బులు కావాలని బ్యాంకర్లు అడిగితే మీ ఖాతాలో డబ్బులు లేవని జీరో చూపిస్తోందని బ్యాలెన్స్ లేదని చెప్పడంతో రంగమ్మ బ్యాంకులోనే కన్నీటి పర్యంతమయ్యారు. సదరు విషయాన్ని బ్యాంక్ మేనేజర్ వినోద్‌కుమార్‌కు విన్నవించుకోగా ఆ విషయాన్ని పై అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం గురువారం బాధితురాలు భర్త సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ లావణ్యకు డబ్బులను పోగొట్టుకున్నామని ఫిర్యాదు చేయగా పరిశీలిస్తామని పోలీసులు తెలిపారు. మేనేజర్ వినోద్‌కుమార్, డబ్బులు మిస్ అయిన విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు దీనికి 15 రోజులు సమయం కావాలని బాధితులకు తెలియజేశారు. అంబుడ్స్‌మెంట్ కమిటీ ఉంటుందని, అందులో నష్టపోయిన బాధితురాలికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉర్దూ స్కూల్‌కు సైన్స్ ఉపాధ్యాయులను నియమించండి- మైనార్టీ మహిళలు


ఎంఈఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మైనార్టీ మహిళలు

**మడకశిర టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆరేపేట ఉర్దూ పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉండటం వల్ల ఆ స్కూల్‌కు సైన్స్ ఉపాధ్యాయులను నియమించాలని గురువారం ఉదయం కార్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులు నగీన, ఆయుష్, అస్మాషాను, షమీమ్‌లు ఎంఈఓ భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని జిల్లా అధికారులతో తెలియజేసి వెంటనే సైన్సు ఉపాధ్యాయుడు నియమించేటట్లు గుర్తు స్కూల్ కచ్చితంగా సైన్స్ ఉపాధ్యాయుడిని నియమిస్తామని తెలిపారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం


విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ నాగమల్లేశ్వరి

**మడకశిర టౌన్, ఆగస్టు 10 ప్రభాత వార్త :** బాల్య వివాహాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిడిపిఓ నాగమల్లేశ్వరి తెలిపారు. గురువారం పట్టణంలోని బాలికోతన్న పాఠశాలలో విద్యార్థులకు వివాహాలపై కార్యక్రమం సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థ రమణ, సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ.. బాల్యవివాహాలను అరికట్టేందుకు విద్యార్థినీలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు ఇందుకు కృషి చేయాలని సూచించారు. అమ్మాయిలకు 18సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారికి వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దారుముర్షావాలి, ఎస్ఐ లోకేష్‌లు మాట్లాడుతూ.. విద్యార్థినీలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. బాలలకు ఏదైనా ఆపద వచ్చినప్పుడు టోల్ ఫ్రీ 1098 నెంబర్‌కు, మహిళలు 181 హెల్ప్ లైన్‌కు కాల్ చేసి తమ సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, ఉపాధ్యాయులు రామాంజమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు తెలుగు ఉపాధ్యాయులు శివన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత సర్పంచుల సంఘం డైరెక్టర్‌కు సన్మానం


సన్మానం చేస్తున్న దృశ్యం

**అగళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** అఖిల భారత సర్పంచుల సంఘం డైరెక్టర్‌గా అగళి మండలం అల్లికెర సర్పంచు ముద్దరాజును ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతోపాటు సర్పంచును సన్మానించారు. అఖిల భారత సర్పంచుల సంఘంలో 26 మంది డైరెక్టర్లు ఉంటే అందులో ముద్దరాజు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపికవ్వడం హర్షదాయకం అన్నారు. ఎంపిపి రేణుకా కామరాజు, రాష్ట్ర బిసి సంఘం వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు రంగేగౌడ్, సర్పంచులు నటరాజు, రంగయ్య, రామకృష్ణప్ప, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, వెంకటస్వామి, మాజీ సర్పంచు వెంకటస్వామి, ఎంపిటిసిలు సతీష్, బసవరాజు, శివకుమార్, రామకృష్ణప్ప తదితరులు ముద్దరాజును పూలమాలలతో, శాలువాలు కప్పి సన్మానించారు. మారుమూల ప్రాంతంలో అఖిల భారత సర్పంచుల సంఘం డైరెక్టర్‌గా ఎంపికవ్వడం సంతోషదాయకమన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన సిఐ సురేష్‌బాబు


తనిఖీ చేస్తున్న సిఐ సురేష్‌బాబు

**అగళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండలంలోని అగళి పంచాయితీతో పాటు పి.బ్యాడిగెరపంచాయితీలో ఇద్దరు వార్డు మెంబర్లుచనిపోవడం మూలంగా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్‌జారీ చేసింది. నామినేషన్లు వేయడానికి ఈ రోజు చివరి తేదీ కావడంతో సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ లావణ్య, ఏఎస్ఐ బషీర్ తదితరులు నామినేషన్లు వేసే కేంద్రాన్ని పరిశీలించారు. రెండు వార్డులకు ఎన్నికలు అనివార్యమైన కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నామినేషన్ల కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. పి.బ్యాడిగెర పంచాయితీ వార్డు మెంబర్లు తెలుగుదేశం పార్టీ తరుపున శివలింగప్ప నామినేషన్ వేయగా, వైఎస్ఆర్‌సిపి తరుపున కెంకెరకు చెందిన రంగప్ప నామినేషన్ వేశారు. అదే విధంగా అగళికి చెందిన నరసింహమూర్తి తెలుగుదేశం పార్టీ తరుపున నామినేషన్ వేయగా లక్ష్మీనరసప్ప వైఎస్ఆర్‌సిపి తరుపున నామినేషన్లను వేశారు. ఎన్నికల అధికారి ఈఓఆర్డి పద్మ, పంచాయితీ కార్యదర్శి రమ్య ఎన్నికల విధులు నిర్వహించారు.

## ఉరవకొండ పట్టణం, మండలానికి ఖాజీ నియామకం

### -ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్న టి.మహమ్మద్ యూనుస్


టి.మహమ్మద్ యూనుస్‌కు నియామక పత్రం అందిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాత వార్త :** ఉరవకొండ పట్టణం, మండలానికి ప్రభుత్వ ఖాజీగా ఉరవకొండ పట్టణానికి చెందిన టి. మహమ్మద్ యూనుస్‌ను ప్రభుత్వం నియమించింది. ఖాజీగా ఆయన 10 సంవత్సరాలపాటు కొనసాగుతారని ప్రభుత్వం 20-07-23న జీఓ యంఎస్ నంబర్ 22ను ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తన నివాసగృహంలో గురువారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఖాజీ టి.మహమ్మద్ యూనుస్‌కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో పవిత్రమైన పదవి దక్కిందని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముస్లీం మైనార్టీలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. ఖాజీ టి.మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు రుణపడి ఉంటానని ఎమ్మెల్సీను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు మస్తాన్‌వలి, జిలాన్, రహంతుల్లా, నూర్, దుద్దేకుంట సూరి, మలాపురం కేశన్న, రేణిమాకుపల్లి రామకృష్ణ, వెలిగొండ బుషప్ప, వాల్మీకి యువ నాయకులు చుక్కా రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై సమగ్ర విచారణ జరుపాలి

### - ఎంపీడీఓకు విన్నవించిన వార్డు సభ్యులు


ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్‌కు వినతిపత్రం అందిస్తున్న వార్డు సభ్యులు, వైసీపీ, టీడీపీ నాయకులు

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ నిధుల వినియోగంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల నుండి సొమ్ము రికవరీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, యం. రామాంజినేయులు, మీనుగ రవి ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019-20, 2020-21, 2021-22 సంవత్సరాల్లో మేనేజ్‌మెంట్ కంటెన్జెన్సీ బిల్లు పేరుతో డ్రా చేసినటువంటి 81 లక్షల మొత్తంపైన, నిబంధనలకు విరుద్ధంగా ఉప సర్పంచ్‌కు 55 లక్షల రూపాయల పనులు కేటాయించడంపై సమగ్ర విచారణ జరుపాలన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాన్ని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమేష్, వైసీపీ నాయకుడు జిలాన్ ఉన్నారు.

## నామినేషన్ల దాఖలు

**అగళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండలంలో అగళి పంచాయితీ తోపాటు పి.బ్యాడిగెర పంచాయితీలో ఇద్దరు వార్డు మెంబర్లుచనిపోవడం మూలంగా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్‌జారీ చేసింది.. రెండు వార్డులకు ఎన్నికలు అనివార్యమైన కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నామినేషన్ల కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. పి.బ్యాడిగెర పంచాయితీ వార్డు మెంబర్లు తెలుగుదేశం పార్టీ తరుపున శివలింగప్ప నామినేషన్ వేయగా, వైఎస్ఆర్‌సిపి తరుపున కెంకెరకు చెందిన రంగప్ప నామినేషన్‌వేశారు. అదేవిధంగా అగళికిచెందిన నరసింహమూర్తి తెలుగుదేశం పార్టీ తరుపున నామినేషన్ వేయగా లక్ష్మీనరసప్ప వైఎస్ఆర్‌సిపి తరుపున నామినేషన్లను వేశారు. ఎన్నికల అధికారి ఈఓఆర్డి పద్మ, పంచాయితీ కార్యదర్శి రమ్య ఎన్నికల విధులు నిర్వహించారు. నామినేషన్లు వేయడానికి ఈ రోజు చివరి తేదీ కావడంతో సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ లావణ్య, ఏఎస్ఐ బషీర్ తదితరులు నామినేషన్లు వేసే కేంద్రాన్ని పరిశీలించారు

## ఉరవకొండలో వెల్లివిరిసిన దేశభక్తి..!

### - నామట్టి-నాదేశం భారీ ర్యాలీ, శిలాఫలకం ఆవిష్కరణ
### - స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు ఘన సన్మానం


శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను సన్మానించిన దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త :** పట్టణంలో దేశభక్తి వెల్లివిరిసింది. అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గురువారం నామట్టి-నాదేశం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. స్థానిక క్లాక్‌టవర్ కూడలి నుండి అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ అందరితో ప్రతిజ్ఞ



భారీ ర్యాలీ దృశ్యం

చేయించారు. అనంతరం ఉరవకొండ ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు ఉప్పర శ్రీరాములు, యం.సి.నాగభూషణ, మాగం సరోజమ్మ, ఉప్పర శివన్నలను కార్యక్రమానికి ఆహ్వానించి వారికి షాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యాలయం ముందు జాతీయజండాను యం.సి.నాగభూషణ ఎగురవేయగా జాతీయ గీతం ఆలపించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోపాటు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలోనే స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల పూర్తికు గుర్తుగా 75 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, ఉపాధిహామీ ఏపీఓ విమల, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఫారెస్టు అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ధర్నా

**కొత్తచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఈ నెల 12వ తేదిన ఆర్‌ఓ కార్యాలయం ఎదుట 12 గంటల పాటు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల డిమాండ్లపై ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్ర పిలుపునిచ్చారు. సిపిఎస్ రద్దు, ఓల్డ్ పెన్షన్ విధానం అమలుచేయాలని ప్రమోషన్ పొందిన వారికి జీతాలు వెంటనే చెల్లించాలని జీవో నెంబర్ 117 రద్దు, 2,500 అలవెన్స్‌లు విడుదల చేయాలని ఈ ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు తప్పక హాజరుకావాలని కోరారు.

## బిసిల భరోసా బాటపై విస్తృత ప్రచారం


దాసరి కాలనీలో పోస్టర్ల విడుదల దృశ్యం

**అమరావురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటి బిసిల భరోసా కార్యక్రమంపై టీడీపీ దాసరి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు తుపాకుల అప్పారావు, టీడీపీ దాసరి రాష్ట్ర సాధికార సమితి సభ్యుడు దాసరి రవిలు విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర పార్టీ బిసి పెడరేషన్ చైర్మన్ కోల్లు రవీంద్ర, బికే పార్థసారథి మరియు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గంలోని అమరాపురం, బసవనపల్లి, హెమావతి, విరసేనపల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించి మహాశక్తి అడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం, లన్న దాత సుఖీభవ, బీసాలకు రక్షణ చట్టం వంటి అనేక సంక్షేమ పథకాలను నిరుపేదల కోసం చేపడుతున్నట్లు 2024లో చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిగా చేయడమే మనమందరి లక్ష్యమని ప్రతి ఒక్కరూ చంద్రబాబు అశయాలను అమోదపరచడానికి మద్దతుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం నందు మంజునాథ్, రామయ్య, ఆనంద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీలో చేరిక


ఇంచార్జ్ సమక్షమంలో టీడీపీలో చేరిన దృశ్యం

**అమరావురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలో హోమావతి పంచాయతీకి చెందిన గోల్లవారనవల్లి గ్రామంలోని వైకాపా పార్టీకి చెందిన పాండురంగప్ప, కాంగ్రెస్ పార్టీకి చెందిన రంగజ్జలు, మాజి ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. విరికి టీడీపీ కాండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. విరితో పాటు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం టీడీపీ నాయకుడు తిరుమలేష్ శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా పెండిహళ్లి గ్రామంలోని దత్తాత్రయ మరియు బాబాగు డెన్‌గిరి ఆశ్రమాన్ని సందర్శించి విశేష పూజలు నిర్వహించారు. దేవాలయ విశిష్ఠతను ఆలయ అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, శివరుద్రప్ప, కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ క్రిష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, జిల్లా వాల్మికి సమితి ఉపాధ్యక్షులు మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ క్రిష్ణమూర్తి, మీడియా కొఆర్డినేటర్ రవికుమార్, ఎంపిటిసి ఓంకార్‌స్వామి, తెలుగు యువత ఉపాధ్యక్షులు మధు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నప్ప, స్థానిక నాయకులు రామచంద్రా, గౌడరంగప్ప, తిరుమలేష్, చిత్తన్న, చిక్కన్న, గిరీస్, లవకుమార్, కేశవ, మాజి ఎంపిటిసి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిడ్రగట్ట వార్డు మెంబర్ ఎన్నికకు రెండు నామినేషన్లు

**అమరాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలో నిడ్రగట్ట గ్రామ పంచాయతీ 4వ వార్డు ఎన్నికలకు గాను రెండు నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి భాస్కర్ తెలిపారు. ఇందులో తిప్పమ్మ, కెచ్చమ్మలు నామినేషన్లను అందించినట్లు ఈయన పేర్కొన్నారు.

## ఘనంగా నా భూమి నా దేశం కార్యక్రమం


నా భూమి నాదేశం కార్యక్రమం దృశ్యం

**అమరాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మండలంలోని వలస. ఆగ్రహారం, హెమావతి గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగునంగా నా భూమి నా దేశం కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వలస సర్పంచ్ నాడవేణి జితేంద్ర, గ్రామ కార్యదర్శి ఈరన్న ఆధ్వర్యంలో వలస గ్రామం నందు నా భూమి నా దేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యందు దేశానికి సేవ సేచిన యుద్ధవీరుల స్మరించడం, శిలాపలకాల ఆవిస్కరణ, జాతీయ నాయకులను స్మరించడంతో పాటు 75వ స్వాతంత్ర దినోత్సవం పూర్తిచేసుకోన్న సంబర్బంగా 75 మొక్కలు నాటడం పంచమ సూత్రాలతో విద్యార్థులతో పాటు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. హెమావతి నందు సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదరిశ నరేష్ బాబు ఆధ్వర్యంలో, అదేవిధంగా ఆగ్రహారం నందు సర్పంచ్ ధనుంజయ, గ్రామ కార్యదర్శి ఈరన్నల సమక్షంలో జాతీయగేత ఆలాపన కార్యక్రమాన్ని విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు

## ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి మండల నాయకులు


ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లిన మండల బిజెపి నాయకులు

**రొద్దం.ఆగస్టు 10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన విధులను దారిమల్లించి సర్పంచ్‌ల వ్యవస్థను నిర్వీర్యం చేసి స్థానిక సంస్థల హక్కులు కాలరాసు సదరు సర్పంచ్‌లను మరియు ప్రజా ప్రతినితినిధులను దమ్మిలుగా చేసి అడుకుంటున్న ఏపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఏపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపు మేరకు యావత్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద బీజేపి ధర్నా కార్యక్రమ ఒను 10-08-2023 గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నీరుగంటి గోపాల్, మండల బిజెపి అధ్యక్షులు, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గంగాధరప్ప, మహేరేవ, ప్రధాన కార్యదర్శి తొగుట రవి శంకర్, తిప్పేస్వామి, రాజు, చిక్కప్ప, గంగప్ప, శివారెడ్డి, రామకృష్ణ, అధిమూర్తి, రాజు, మనోహర్, నాగప్ప, సురేష్, చంద్రరెడ్డి, నర్సింహప్ప, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, గోపాల్ పాల్గొన్నారు.

## ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

### -అధికారులను తప్పుదోవ పట్టించడానికి టీడీపీ నాయకుల నాటకాలు
### -విలేఖరుల సమావేశంలో వజ్రకరూరు మండల వైసీపీ నాయకులు

**ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితాలో వైసీపీ మద్దతు దారులకు చెందిన ఓట్లు రెండు చోట్ల ఉన్నట్లు ఆరోపణలు చేసే ముందు టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వైసీపీ వజ్రకరూరు మండల నాయకులు సూచించారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాచన్నగౌడ్, మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు పట్టా ఖాజాపీరా, మండల కార్యదర్శి నల్లబోతుల రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రనాయక్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు ప్యాపిలి వీర తదితరులు మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ నాయకులు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఓటర్ల విచారణ ప్రజాస్వామ్య పద్దతిలోనే జరుగుతోందని దీన్ని జీర్ణించుకోలేక అధికారులు, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారన్నారు. పీసీ ప్యాపిలి గ్రామంలో టీడీపీ మద్దతుదారులు బొల్లినేని నరసింహమప్ప, గోనుగుంట్ల నాగేంద్ర, ఉషాదేవి, హనుమంతప్ప, దీపకుమార్, మనోహరమ్మ, హనుమంతప్ప, జయమ్మ, రాయంకి విజయ రాఘవ, బొల్లినేని ఆశ, పాటిల్ జయప్రదలకు ప్యాపిలిలోని 96, 99 బూతులతోపాటు ఉరవకొండలోని 128, 129, 131, 132 బూతుల్లో ఓటర్లుగా ఉన్నారన్నారు. టీడీపీ వారు ఆరోపించిన గ్రామానికి చెందిన పాటిల్ చంద్రమోహన్‌రెడ్డి, భీమిరెడ్డి, పాటిల్ ఆనందరెడ్డి తదితరులు పీసీ ప్యాపిలిలోనే ఓటర్లుగా ఉండాలని ఉరవకొండలోని ఓట్లను రద్దు చేయాలని 6 నెలల క్రితమే అధికారులకు రాతపూర్వకంగా అర్జీలు ఇచ్చి రద్దు చేసుకోవడం జరిగిందని టీడీపీ నాయకుల ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు నల్లబోతుల కిరణ్, భీమప్ప, అర్జున్, ప్యాపిలి క్రిష్ణ పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఈఓ, సిబ్బందికి వాగ్వివాదం


మార్కెట్ యార్డులో వాగ్విదాం చేసుకుంటున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం) ఆగస్టు 10, ప్రభాతవార్త**

వ్యవసాయ మార్కెట్ కమిటీ హెడ్ క్వార్టర్ నల్లమాడ, సబ్ మార్కెట్ యార్డు కొత్తచెరువు అడ్మినిస్ట్రేషన్ నిర్వహిస్తున్న ఇఓ రంగనాథ్‌కి క్రింది స్థాయి సిబ్బందికి గురువారంవాగ్వివాదం చోటు చేసుకుంది. వాగ్వివాదానికి గల కారణాలను ఆచూకి తీయగా, క్రింది స్థాయి సిబ్బందిని కులం పేరిట ధూషించడమే కాకుండా, అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని, సూపర్‌వైజర్ పీరా ఎస్ఆర్ నందు లెటర్‌ను కూడా మెన్షన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని దానిని ప్రశ్నిస్తే వారిపై మెమోలను జారీ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని క్రింది స్థాయి సిబ్బంది ఆరోపిస్తున్నారు. తాను చెప్పినట్లు వినకుంటే ఉద్యోగాలు కోల్పోతారని భయపెడుతున్నట్లు బాధితులు తెలియజేస్తున్నారు.

## రజక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త :** రజక సంఘం ప్రథమ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో ఆ సంఘం నాయకులు మహాసభ కరపత్రాలను స్థానిక సత్యసాయి కల్యాణమండపంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో రజకులను ఆయా గ్రామాలలో కలసి మహాసభ గురించి తెలిపామన్నారు. ముఖ్యంగా ఆ మహాసభలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలని, 50 యేళ్ళు నిండిన రజకులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, అన్యాక్రాంతమైన ధోబీ ఘాట్‌లపై, రజకులపై దాడుల పట్ల కఠినచర్యలు తీసుకోవాలని, నిరుపేద రజకులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మాణాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి తెలిక ఆంజనేయులు, జిల్లా కన్వీనర్ బి.నాగరాజు, నాయకులు నారాయణప్ప, ఎనుముపల్లి రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైలుక్రింద పడి వృద్ధుడు మృతి


శ్రీరాములు మృతదేహాన్ని పరిశీలిస్తున్న రైల్వే పోలీసులు

**కొత్తచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త :** కొత్తచెరువు రైల్వే స్టేషన్ సమీపంలో బుక్కపట్నం మండల కేంద్రంలోని ఈడిగ వీధిలో నివాసముంటున్న ధర్మిశెట్టి శ్రీరాములు గురువారం సాయంత్రం మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవలె ఆయన భార్య మృతి చెందడంతో ఒంటరిగా ఉన్న ఆయన ఆర్థిక ఇబ్బందులు తాళలేకనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకొని మృతి చెంది ఉండవచ్చని తెలియజేశారు. సంఘటన ప్రదేశాన్ని రైల్వే పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## భవిష్యత్తు గ్యారెంటి పథకాలతో ఇంటింటా వెలుగులు


కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

**కొత్తచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఇటీవల మినీ మహానాడులో తెదేపాఅధినేత నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి పథకాలతో ఇంటింటా వెలుగులు విరజమ్ముతాయని హిందూపురం అధికార ప్రతినిధి సాలక్కగారి శ్రీనివాసులు, కార్యదర్శి సామకోటి ఆదినారాయణలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొడపగానిపల్లి, వేములేటిపల్లి గ్రామాలలో తెదేపా నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి వెళ్ళి భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, వైసిపి ప్రభుత్వం తీవ్ర స్థాయిలో పేదలపై వివక్ష చూపుతోందన్నారు. అధికారం చేపట్టి నాలుగేళ్ళు పూర్తయినా ఇప్పటి వరకు ఎలాంటి శాశ్వితమైన పనులు చేపట్టలేదని, అవినీతి అరాచకాలు పెట్రేగిపోతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమాన స్థాయిలో ముందుకెళ్ళాలంటే చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని, వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెదేపాను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వేమములేటిపల్లిలో గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న మట్టి కేశవ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. అలాగే వారిపల్లిల చదువులకు బాధ్యత తీసుకుంటున్నట్లు సామకోటి ఆదినారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శివ, బండ్లపల్లి రాజు, కిలారి శ్రీనాథ్, కండక్టర్ రాధమ్మ, ఆంజనేయులు, శ్రీరాములు, కొత్తకోట నవీన్, డిపో భాస్కర్, షర్ఫొద్దీన్, మహిళా లీడర్లు రాధమ్మ, మాధవి, చిన్నకృష్ణమ్మ, మస్తానమ్మ, నాగమణి, తులసి, చందన, వేములేపల్లి రమేష్, మేకల లక్ష్మీనరసింహా, లక్ష్మీనారాయణ, వెంకటేష్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

07ATP10_07ATP10.qxd 10-08-2023 PM 11:08 Page 1



## నామినేషన్ల దాఖలు





వైసిపి తరుపున నామినేషన్ వేస్తున్న కోటేశ్వర్‌నాయుడు / టిడిపి తరుపున నామినేషన్ వేస్తున్న కుల్లాయప్పనాయుడు

యల్లనూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని జంగంపల్లి గ్రామ పంచాయతీ ఉప ఎన్నికలకు సంబంధించి గురువారం 3 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి ఆనంద్‌బాబు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచు ఉప ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు. జంగంపల్లి సర్పంచు స్థానానికి వైసిపి తరుపున కోటేశ్వర్‌నాయుడు, టిడిపి తరుపున కుల్లాయప్పనాయుడు నామినేషన్లు దాఖలు చేశారు. పాతపల్లి 6వవార్డుకు సంబంధించి కేశవరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. బొప్పేపల్లి 3వవార్డుకు సంబంధించి లీలావతి వైసిపి తరుపున, అంకాలమ్మ టిడిపి తరుపున నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వెంకటేశ్వర్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త



మాట్లాడుతున్న రఘురామిరెడ్డి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వతేదీన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో గురువారం జోనల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు ఒపిఎస్ అమలు, బదిలీ, ప్రమోషన్ పొందిన వారి జీతాలు, జిఒ నెంబర్ 117 రద్దు, 2500 అలవెన్స్‌లు విడుదల చేయాలని, పురపాలక సంఘ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్లతో ఈ ధర్నా తల పెట్టడం జరుగుతోందని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ తాడిపత్రి జోన్ బాధ్యులు డేనియల్, రాందాస్‌రెడ్డి, పట్టణ, మండల బాధ్యులు జయచంద్ర, అంకాలు, ఉపేంద్ర, రాంకిషోర్, ఓబయ్య పాల్గొన్నారు.

## సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

తాడిపత్రి వక్ఫ్‌బోర్డు కోశాధికారి దూదేకుల బాబయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. నూర్‌బాషా దూదేకులకు కూడా లక్ష రూపాయలు షాదీతోఫా అమలు అయ్యే విధంగా ఆదేశాలు జారీ చేసి లక్ష రూపాయలు వధువు తల్లి ఖాతాలో జమ చేయడంతో పాటు గతంలో కళ్యాణమస్తు కింద రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల రూపాయలు మాత్రమే అందుకున్న 227 మందిని కూడా అర్హులుగా గుర్తించి వారికి మిగిలిన 50 వేల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేయడం పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి స్థానిక సూర్య హైస్కూల్‌లో పాలాభిషేకం చేశారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, దూదేకుల సంఘం నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కె.బాబయ్య, డి.దస్తగిరి, డి.పెద్దహాజీవలి, ఎం.మస్తాన్‌వలి, డి.ఆశాబీ, డి.పీరమ్మ, డి.శివాని, డి.షేక్‌బి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 వేల ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

పట్టణంలోని 5వవార్డులో నివాసం వుంటున్న షేకన్‌బీకి గురువారం 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 5వవార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంలో షేకన్‌బీ తన అనార్యో పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి షేకన్‌బికి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని వార్డు ఇన్‌చార్జ్ డివి కుమార్ ద్వారా అందచేశారు. దీంతో షేకన్‌బి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ

యల్లనూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త



విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి లోని జెడ్‌పిహెచ్ స్కూల్‌లోని విద్యార్థులకు గురువారం డాక్టర్ నాగసాయిశ్రీ ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రం గురించి, ఆల్‌బెండజోల్ మాత్రల ఉపయోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సురేష్‌బాబు, సిబ్బంది, ఎంపిహెచ్‌ఇఒ వీరనారాయణ, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఎఎన్‌ఎం అలివేలమ్మ, ఆశా కుళ్లాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ



విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్యాధికారి దేవరాజన్

యాడికి, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం రాయలచెరువు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దేవరాజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అవసరమైన ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. నులి పురుగులు ఏర్పడే విధానం వాటి నివారించే విధానం గురించి వైద్యులు విద్యార్థులకు వివరించారు. శుభ్రత తప్పకుండా పాటించాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది షబ్బీర్ పాల్గొన్నారు.

## తలారిచెరువు గ్రామంలో పర్యటించిన జె.సి



గ్రామస్తులతో మాట్లాడుతున్న జె.సి

తాడిపత్రిరూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని తలారిచెరువు గ్రామంలో గురువారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలోని ఆత్మీయులు, అనుచరులు, అభిమానుల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వున్న సమస్యల గురించి ఆరా తీశారు. జె.సి వెంట పెద్దఎత్తున గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం





శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచు

మొక్కలు నాటుతున్న సర్పంచు

యల్లనూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుందామని సర్పంచు రామాంజులరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని అధికారులు సర్పంచు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దేశ సంక్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు, సాహసవంతులు, వీరులను స్మరించుకోవాల్సి వుందన్నారు. అనంతరం సర్పంచు మొక్కలు నాటి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సీన, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, ప్రాధానోపాధ్యాయుడు కిరణ్, ఉపాధ్యాయుడు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రక్తకణాలు అందచేసిన సేవాసంఘం సభ్యులు

యాడికి, ఆగస్టు 10 ప్రభాతవార్త



రక్తదానం చేస్తున్న భార్గవ్

మండల కేంద్రానికి చెందిన ఆసుపత్రికాలనీలో వాసుదు భార్గవ గురువారం తాడిపత్రికి చెందిన బేల్దారి వీరయ్యకు రక్తకణాలు అందచేసి తన ఔదార్యాన్ని చాటుకున్నట్లు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అధ్యక్షులు బంగారు బాలకృష్ణ తెలిపారు. వీరయ్యకు ఏ పాజిటీవ్ ప్లేట్లెట్స్ రక్తకణాలు అవసరమని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వెంటనే భార్గవ్‌ను సంప్రదించి బేల్దారి వీరయ్యకు రక్తకణాలు వైద్యాధికారుల పర్యవేక్షణలో అందచేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బేల్దారి వీరయ్య కుటుంబసభ్యులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పంపిణీ



పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్న సిబ్బంది

కదిరి టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

రెడ్స్ సంస్థ, సెట్రి సంస్థ వారి సహకారంతో గురువారం రైతులకు 4వేల పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసినట్లు రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానుజా ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కదిరి ప్రాంతంలో అతివృష్టి, అనావృష్టి కారణంగా పెట్టిన పంటలు చేతికిరాక రైతులు నష్టపోతున్నారని, అందువల్ల పండ్లమొక్కల సాగును ప్రోత్సహించడానికి 7 రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి ప్రతాప్‌రెడ్డి, సెట్రి సంస్థ అధికారి పీరావాలి, రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్ యల్లప్ప, మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘం లీడర్లు పాల్గొన్నారు.

## రైతుల పోరాటానికి 21న రాకేష్ టికాయత్ మద్దతు



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి.ఆర్.పాటిల్, మాధవరెడ్డిలు

బళ్లారి, ఆగస్టు10, ప్రభాతవార్త

దీర్ఘకాల పంట రుణాల బకాయిలు 50 శాతంతో పరిష్కరించుకొని రుణాల నుంచి విముక్తి చేయాల్సిందిగా కొన్ని నెలలుగా నగరంలోని కర్ణాటక గ్రామీణబ్యాంకు (కేజీబీ) ప్రధాన కార్యాలయం ఎదుట రైతులు జరుపుతున్న పోరాటానికి మద్దతుగా పోరాటంలో పాల్గొనేందుకు భారతీయ కిసాన్ సమాఖ్య అధినేత రాకేష్‌టికాయత్ ఈనెల 21వ తేదీన బళ్లారికి రానున్నారు. ఎమ్మెల్యే బి.ఆర్.పాటిల్ నగరంలో ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయం తెలిపారు. 21న రైతుల పోరాటానికి మద్దతుగా టికాయత్ ఢిల్లీ నుంచి బళ్లారికి వచ్చి రైతుల పోరాటంలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రస్థాయి రైతుసంఘం నాయకులైన కేఎంకేఎస్ సహసంచాలకురాలు ఎస్.ఝాన్సీ, కిసాన్‌సంఘర్ష సమితి అధ్యక్షురాలు డా.సునలేమ్‌తో పాటు పలువురు జాతీయ, రాష్ట్రస్థాయి రైతు నాయకులు పాల్గొంటారన్నారు. రైతులు జరుపుతున్న ప్రతిఘటన ధర్నాలో పాల్గొని రైతులకు తమ మద్దతు తెలుపుతారని, దీనికి ముందు ఆరోజు నగరంలోని ఇందిరా సర్కిల్ నుంచి ఎద్దులబండి ద్వారా ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులు కర్ణాటక గ్రామీణ బ్యాంకు అధికారుల తీరుకు నిరసనగా 230 రోజులుగా నగరంలో కేజీబీ కార్యాలయం ఎదుట నిరవధిక పోరాటం చేపడుతున్నారని, తాము పొందిన రుణాలు కట్టేందుకు ఒకేసారి షటిల్‌మెంట్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని అధికారులను కోరుతున్నా, బ్యాంకు అధికారులు సమ్మతించడంలేదని, రైతుల నుంచి 50 నుంచి 60 శాతం మేరకు వసూళ్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రూ.లక్ష రుణం పొందినరైతు ప్రస్తుతం రూ.25 లక్షలు రుణం తీసుకున్నట్టుగా చూపుతున్నారని, వడ్డీలకు వడ్డీలు, చక్రవడ్డీలు వేసి రైతుల్ని హింసకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా రూ.10 లక్షలు రుణం పొందిన రైతులకు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు రుణంగా చూపుతున్నారని, ఇలాగైతే రైతుల రుణాల చెల్లింపు ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. 22 జిల్లాల్లో బ్రాంచిలు కలిగిన కర్ణాటక గ్రామీణబ్యాంకు నుంచి సుమారు 30 నుంచి 40 లక్షల మంది రైతులు రుణాలు పొందారని, వారి కుటుంబ సభ్యులతో కలిసి 1.2 కోటి మందికి పైగా సదరు బ్యాంకు శోషణకు గురవుతున్నారని, రైతులపరంగా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు ఆర్.మాధవరెడ్డికరూరు, చాగనూరు మల్లికార్జునరెడ్డి, చెన్నబసవన్న, ఆలీబాబా, విరుపాక్షఅసుండి తదితర రైతు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీని రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పత్రికుల సంఘం నాయకులు

కదిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త

అసంబద్ధంగా ఏర్పాటైన రాష్ట్ర పత్రకుల కమిటీని రద్దు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎన్జీఓ అసోషియేషన్ కార్యాలయంలో రాష్ట్ర పత్రకుల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర పత్రకుల సంఘం కమిటీని ఇటీవల ఎవరికీ తెలియకుండా అసంబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయడం తగదని కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుల పెద్దలకు తెలపకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అందరి సలహాలు, సూచనల మేరకు కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అడ్వకేట్ కృష్ణమూర్తి, అరవింద్‌బాబు, గంగులయ్య, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కదిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిచాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, కోశాధికారి తిరుపాల్‌లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. వేతనాలను సకాలంలో అందజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించలేని పక్షంలో ఈ నెల 17న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు జగన్‌మోహన్, అధ్యక్షులుగా జనార్ధన్, కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారిగా సూరి, ఉపాధ్యక్షులు రామాంజినేయులు, రాజు, సుమతి, ఎం.రామాంజులు, సహాయ కార్యదర్శిలు నరసింహమూర్తి, రాజేష్, చెన్నకృష్ణ, చంద్రప్ప, మరో 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జివిఎల్.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

అమడగూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని మహమ్మదాబాద్ పిఎంఆర్ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో గురువారం 54 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. బాలబాలికలు పాఠశాలకు కాలి నడకన వస్తున్నారని పిల్లల డ్రాప్స్ తగ్గిస్తూ పాఠశాలకు రెగ్యులర్‌గా రావాలనే ఉద్దేశ్యంతో సైకిళ్లను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, పిఇటి చెన్నకేశవులు, కదిరి రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ, గోరంట్ల ఏరియా టీం లీడర్ నర్సింగ్‌రావు, సిఒ సురేష్, మధు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చినగానపల్లిలో నా భూమి - నా దేశం కార్యక్రమం

అమడగూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

మండల పరిధిలోని చిన గానపల్లిలో జెడ్‌పిహెచ్ పాఠశాలలో గురువారం నాడు నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం చినగానపల్లి పంచాయతీ ఈడివారిపల్లి గ్రామ నివాసి మిలటరీలో విధులు నిర్వహించి దేశం కోసం పోరాడి మరణించిన కీర్తిశేషులు రంగరాజు కుమార్తె నాగమ్మకు స్థానిక తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఓ మునెప్ప ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మేరా దేశ్ పంచ్‌ప్రతిజ్ఞ వసుధకు వందనం చెట్టు నాటడం వీరులకు వందనం సమర్పణ మట్టి దీపాలతో జెండా ఎగురవేయడం, వందన సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సరస్వతి, ఆదినారాయణ, ఎంపిటిసి నారాయణ, ఆర్ఐ ఈశ్వరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ అనిల్‌కుమార్, సచివాలయం సిబ్బంది, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లుగుండులో నా భూమి- నా దేశం కార్యక్రమం



నా భూమి- నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపిపి

నల్లచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అల్లుగుండు గ్రామ పంఛాయతీలోని జోగన్నపేట, బొమ్మిరెడ్డిపల్లి, పి.కొత్తపల్లి, బాలేపల్లి తండా, గ్రామ పంఛాయతీలలో గురువారం నా భూమి- నా దేశం కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, ఎంపిడిఓ శకుంతల పాల్గొనడం జరిగింది. వీరు శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటి జెండా ఆవిష్కరణ మరియు పంఛప్రాణ ప్రతిజ్ఞ, ఆర్మీల జవానులకు సన్నానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిటిసిలు, పంచాయతీ సెక్రటరీలు, సిఆర్‌పిలు కృష్ణవేణి, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ లెక్కింపు

కదిరి టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించినట్లు ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ జరిపిటి గోపాల్ కృష్ణలు తెలిపారు. 54 రోజులకుగాను రూ.63,79,076 రూపాయలు నగదు వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి నరసింహరాజు, స్టేట్ బ్యాంకుసిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

## వైసిపి కార్యకర్త అనారోగ్యంతో మృతి

### - నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి



వైసిపి కార్యకర్తల పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇందుకూరిపల్లికి చెందిన వైసిపి కార్యకర్త ఆంజినేయులు అనారోగ్యంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి అక్కడికి చేరుకొని ఆంజినేయులు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర ఇపంచారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచ్ భర్త రమణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

నల్లచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త:



వైసిపి కార్యకర్త నాగమునిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

మండల పరిధిలోని పూలకుంటపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నాగముని కొద్ది రోజుల క్రితం నుండి ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి కదిరి టౌన్ నాగిరెడ్డిపల్లి నందు గల తన నివాసానికి వెళ్ళి పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేతో పాటు వాల్మీకి అనీల్‌కుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

## వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన బత్తల వెంకటరమణ

తనకల్లు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

వైసిపి రా ష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో నిర్వహించాలన్న ఉద్దేశ్యంలో భాగంగా గురువారం తనకల్లు మండలంలో టోర్నీని డాక్టర్ బత్తల వెంకటరమణ ప్రారంభించడం జరిగింది. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్తల వెంకటరమణ, వైసిపి కదిరి టౌన్ అధ్యక్షులు బహుద్దీన్, జాకీర్, జయరాజు, తనకల్లు మండల నాయకులు జనార్ధన్‌రెడ్డి,దళిత నాయకులు పారేసు, కొండా మల్లికార్జునరెడ్డి, నర్సిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీనివాస్, నాగేంద్ర, హరి, ప్రకాష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు

నంబులపూలకుంట, ఆగస్టు 10, ప్రభాతవార్త:



తల్లులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా

తల్లి,బిడ్డ సంక్షేమం సాధ్య పడాలంటే తరచూ సరైన సమయానికి ఆరోగ్య పరీక్షలు తథ్యమని నంబుల పూలకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ అయేషా పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వ హించిన సియంఎస్‌యంప కార్యక్రమంలో పిహెచ్‌సి పరిధి గర్భిణీ స్త్రీలకు అధిక రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్, బరువు తూచడం, మొదలగు రక్త, మూత్ర పరీక్షలు ద్వారా ఆరోగ్య సమస్యలు నిర్ధారించి అవసరమైన మందులు, మాత్రలు, సలహాలు, ఆరోగ్య సూచనలు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ నాగలక్ష్మి, పిహెచ్‌ఎన్ శాంతమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు కె.మహేశ్వరరెడ్డి, రాధమ్మ, ల్యాబ్ టెక్నీషియన్, విజయ్‌భాస్కర్ నాయక్, యంహెచ్‌పిలు కె.గీతారాణీ, నీలువెూల్, దేవి ప్రియాంక, ఆశాలు కవిత,నరసమ్మ, లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

## నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో ఎంపిపి

### - విధ్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ - డాక్టర్ ఐనుద్దీన్



విద్యార్థులకు నులుపురుగుల మాత్రలు వేస్తున్న ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జెడ్పిహైస్కూల్ నందు గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర భంగా డాక్టర్ ఐనుద్దీన్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు నులిపురుగుల నివారణకు వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలను విధ్యార్థులకు, పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి, ఎంపిపి విధ్యార్థులకు నులిపురుగల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. పిల్లలు ఆరుబయట ఆగుకునేటప్పుడు చెప్పులు లేకుండా నడవడం వల్ల మట్టిలో ఉండే పరాన్నజీవి పురుగలు అరికాళ్ళ ద్వారా ప్రవేశిస్తాయి. ఈ నులిపురుగులు పేగుల్లో చేరి పిల్లలకు బలహీనత, రక్తహీనత, అజీర్ణం, బరువు తగ్గడం, కడుపు నొప్పి, విరేచనాలు, వాంతులు వంటివి కలిగిస్తాయి. ఒక్కొక్కసారి ఈ పురుగులు మెదడులో కూడా ప్రవేశించవచ్చు కాబట్టి విద్యార్థులు ఆరు బయట వెళ్ళినప్పుడు చెప్పులు వేసుకోవడం, మరుగుదొడ్డికి వెళ్ళినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రపరుచుకోవాలి అని పిల్లలకు సూచించారు. ఆల్బెండజోల్ నులిపురుగుల నివారణ ఔషదం అని తెలియజేశారు. ఆల్బెండజోల్ మాత్రలు 1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు 200 మిల్లీగ్రాముల మాత్రలు, 3 నుండి 19 సంవత్సరాల వారికి 400 మిల్లిగ్రాముల మాత్రలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు అందివ్వడం జరిగింది. గైర్హాజరైన విద్యార్థులకు మరోమారు ఆల్బెండజోల్ మాత్రలు వైద్య సిబ్బంది దగ్గరుండి అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్‌నాయక్, కె.పూలకుంట ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌యంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

